తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

గురువారం
17 అక్టోబర్ 2024

పేజీలు : 08





# ఇందిరమ్మ కమిటీలు పూర్తయ్యేదెన్నడు?

- పేదలకు ఇండ్లు మంజూరు చేసేదెప్పుడు?
- పైరవీల జోరుతో కాలయాపన
- ఆశలపల్లకిలో ఆశావాహులు
- దసరా దాటినా ఇండ్ల ఊసేలేదు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): ఇందిరమ్మ కమిటీలు పూర్తయ్యేదెన్నడో.. ఇండ్లు మంజూరు చేసేదెప్పుడోనని ఆయా గ్రామాల్లోని నిరుపేద ప్రజలు ఎదురు చూస్తున్నారు.. కమిటీల నియామకాల్లో పైరవీలు జోరందుకోవడంతో కాలయాపన అవుతుందనే ప్రశ్నలు జిల్లాలో ఉత్పన్నమవుతున్నాయి.. ఇందిరమ్మ ఇండ్ల కమిటీలకు ప్రభుత్వం వేతనాలు చెల్లిస్తుందని, ఆ కమిటీలో చోటు దక్కించుకునేందుకు గ్రామాల్లో కాంగ్రెస్ లీడర్లు పైరవీలు చేస్తున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.. ప్రభుత్వ ఆశయాలు నీరుగారేలా వ్యవహరిస్తున్న తీరుపై మేధావివర్గాలు భగ్గుమంటున్నాయి.. దసరా నాటికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో ఆశావాహులు ఆశలపల్లకిలో ఊరేగించినంత పనైపోయింది.. అయితే దసరా పండుగ దాటినా జిల్లాలో ఇప్పటివరకు ఇండ్ల ఊసేలేదు.. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విషయంపై పట్టించుకోకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. ఇకనైనా అధికారులు ఇందిరమ్మ కమిటీలపై ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు..

### ఇందిరమ్మ ఇండ్లకు నిబంధనలు..

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడానికి అధికారులు పలు నిబంధనలు పాటించనున్నారు. లబ్ధిదారుడు తప్పనిసరిగా పేద, మధ్య తరగతి వారై ఉండాలి. జాతీయ ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలి. అద్దె ఇళ్లలో నివాసము టున్న వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఒంటరి మహిళలు, వితంతువులకు అవకాశం ఉంటుంది. సొంత ఇంటి నిర్మాణానికి అవసరమైన స్థలం ఉన్నవారిని సైతం ఎంపిక చేయనున్నారు.

### ఇందిరమ్మ కమిటీల్లో చోటు ఎవరికి...

జిల్లాలోని గ్రామ పంచాయతీల పాలకవర్గాల గడువు ముగిసి నెలలు గడుస్తుంది. ప్రస్తుతం ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. సర్పంచుల స్థానంలో పంచాయతీ ప్రత్యేకాధికారికి ఇందిరమ్మ కమిటీలో చోటు కల్పిస్తున్నారు. స్వయం సహాయక సంఘాలకు చెందిన ఇద్దరు మహిళా సంఘాల సభ్యులు, గ్రామాభివృద్ధిపై అవగాహన కలిగిన ముగ్గురు గ్రామస్థులు (ఇందులో ఒకరు బీసీ, ఒకరు ఎస్సీ) కమిటీలో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. పంచాయతీ సెక్రటరీ ఇందిరమ్మ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. మున్సిపాలిటీల పరిధిలో వార్డు కౌన్సిలర్ చైర్మన్‌గా, ఇరువురు మహిళా పొదుపు సంఘాల సభ్యులు (ఇందులో ఒకరు బీసీ, ఎస్సీ, ఎస్టీలలో ఒకరు), వార్డు అధికారి మెంబర్ కన్వీనర్ కమిటీల్లో ఉంటారు. వీరు గ్రామ సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఎవరైనా అనర్హులు ఎంపికై బిల్లులు తీసుకుంటే వారిపైభిర్యాదు చేసి నిధులు రికవరీ చేసే అధికారం వీరికి ఉంటుంది. ఇందిరమ్మ కమిటీల జాబితాను, అధికారులు రూపొందించిన జాబితాను కలెక్టర్‌కు సమర్పించిన అనంతరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదం తప్పనిసరిగా పొందాల్సి ఉంటుంది.

### సొంతింటి కల సాకరమయ్యేనా..

అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి పేదల సొంతింటి కల సాకరమయ్యేనా.. అనే అనుమానాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వెలువడుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేందుకు గాను ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు గత నెలలోనే కసరత్తు ప్రారంభించింది. ఈ మేరకు కమిటీల నియామకం పూర్తిచేసి, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఇందిరమ్మ కమిటీల జాబితాను అధికారులు సిద్ధం చేయాల్సి ఉంది. గృహ నిర్మాణ శాఖ, పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్తంగా ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు పనులు చూసుకోవాల్సి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల హామీ నెరవేర్చేందుకు గాను ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఒక్కో నియోజక వర్గానికి 3,500 ఇళ్లు కేటాయించనున్నట్లు గతంలోనే ప్రకటించింది. ఎంపికైన లబ్ధిదారులకు మూడు దశల్లో రూ. 5 లక్షలు చెల్లించనుంది. ఇందుకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టనుంది. ఊరూరా ఇందిరమ్మ కమిటీలు నియమించి సదరు కార్యక్రమం చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించింది. ఆయా కమిటీలు, అధికారులే లబ్ధిదారులను గుర్తిస్తారు. ఈ మేరకు గ్రామాలు, వార్డుల్లో ఇందిరమ్మ కమిటీలు అనివార్యమైంది.

### నిధులు మంజూరు నేను చేయించాను..

## లేదు లేదు నేనే చేయించాను..

బోథ్ అక్టోబర్ 16(జనంసాక్షి) : బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి ఇన్చార్జి మంత్రి సీతక్క పది కోట్లు నిధులు మంజూరు చేసినట్లు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే ఘజేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు..గతః ప్రభుత్వం లో మంజూరు అయినా నిధులు సకలం లో పనులు చేయకపోవడంతో రద్దు అయినట్లు ఆయన తెలిపారు.అభివృద్ధికి ఎక్కడ ఆటంకాలు కలగవద్దు అనే ఉద్దేశం తో మంత్రి తో చర్చించి పది కోట్ల నిధులు మంజూరు చేసుకున్నామని తెలిపారు.అలాగే మరిన్ని అభివృద్ధి పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు..



ANNEXURE
to G.O.Rt.No.579, PR & RD(Roads) Department, Dated 11.10.2024
Details of Works under CRR Grant

| S. No. | District | Assembly Constituency | Mandal | Name of the Road | Length (in Km) | Estimate Cost (Rs. Lakhs) |
|---|---|---|---|---|---|---|
| 1 | Adilabad | Boath | Boath | Construction of Bridge at KM 0/050 on R/F R&B Road to Dannur (B) in Boath Mdl | 0.00 | 330.00 |
| 2 | Adilabad | Boath | Ichoda | C/o CC Road near Bridge at Bangaon (V) | 1.20 | 120.00 |
| 3 | Adilabad | Boath | Gudihathnoor | C/o CD work and BT Roads NH 44 to Kollari (V) Godam via. Inkarguda | 3.50 | 550.00 |
| | | | | Total | 4.70 | 1000.00 |

LOKESH KUMAR D.S.
SECRETARY TO GOVERNMENT (FAC)

//FORWARDED :: BY ORDER//

SECTION OFFICER

### ఇది ఇలా ఉండగా సీన్ కట్ చేస్తే..

బోథ్ నియోజకవర్గానికి పది కోట్లు నిధులు మంజూరు అయినట్లు బోథ్ శాసన సభ్యులు జాదవ్ అనిల్ అన్నారు.. ఈ నిధులతో పలు గ్రామాల రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం చేపడతామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని మరిన్ని అభివృద్ధి పనులకు ప్రభుత్వానికి మరిన్ని ప్రతిపాదనలు పంపడం జరిగింది అని అవి కూడా అతి త్వరలోనే మంజూరు అవుతాయని ఎంఎల్ఏ తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన అదిలాబాద్ ఇన్చార్జి మంత్రి సీతక్క కు కృతజ్ఞతలు తెలిపారు. దీంతో ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు వాట్సాప్ గ్రూపులల్లో మేము నిధులు మంజూరు చేయించమని ఒక పార్టీ,లేదు లేదు మేమే చేయించాము అని మరో పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు.. ఏది ఏమైనా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు అయినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు..

## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న మంత్రి సీతక్క

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) : గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడిందని రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణ అభివృద్ధి,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ అలియాస్ సీతక్క అన్నారు. బుధవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లోని ఆసిఫాబాద్ శాసనసభ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఆసిఫాబాద్లో మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించారు. మహిళలకు



ముఖ్యంగా స్వశక్తి సంఘాలకు రు.2 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను మంత్రి శతక పంపిణీ చేశారు. అనంతరం నియోజకవర్గంలోని గుండి గ్రామంలో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అలాగే గుండి గ్రామ ప్రజలు వర్షాకాలంలో పెద్ద వాగు వలన పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన బ్రిడ్జిని పూర్తిచేయాలని ఆర్ అండ్ బి అధికారులను మంత్రి ఆదేశించారు. అలాగే ఆసిఫాబాద్ మండలంలోని ఆడ గ్రామంలో టూరిజం భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క వెంటా ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విటల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్, డిసిసి అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు, కలెక్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లాకు చేరిన సీఎం కప్ టార్చ్ ర్యాలీ

- విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యత సాధించాలి
- కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్

మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 16 (జనం సాక్షి): గ్రామీణ క్రీడలకు పెద్దపీట వేయాలని, పల్లెల నుండి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ జిల్లా కేంద్రం చేరుకుంది,



మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో , రెవెన్యూ, డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య స్వాగతం పలికి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించబోతున్న సీఎం కప్ 2024 పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం కల్పించే ఉద్దేశంతో ఈ టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇప్పటివరకు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి,నిజామాబాద్, నిర్మల్, అదిలాబాద్, మిగతా 2లో..

# బిఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్త కాదు

- ప్రజల పక్షాన నిరంతరం పోరాటం
- నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్



**ఖానాపూర్ అక్టోబర్ 16 (జనంసాక్షి) :** అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలను తొక్కిపెట్టే విధంగా అక్రమ కేసులు బనయిస్తే భయపడే ప్రసక్తే లేదని బి.ఆర్.ఎస్ పార్టీకి కేసులు కొత్త ఏమీ కాదని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి భుఖ్య జాన్సన్ నాయక్ ఉద్ఘాటించారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కెసిఆర్ తనయుడు కల్వకుంట్ల తారక రామారావు పై కేసులు పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఉద్యమ సమయంలో కేటీఆర్ నాయకత్వంలో వందల కేసులు ఎదుర్కొని ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఉట్నూర్ లో కేటీఆర్ పై అక్రమ కేసు నమోదు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన మాట్లాడితే అధికార పార్టీ కేసులు పెట్టి గొంతులను నొక్కి ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై పోరాటాలు తప్పవని బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన నిలుస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి రాజ్ గంగన్న, మాజీ వైస్ ఎంపీపీ వాల్ సింగ్, మాజీ ఉపసర్పంచ్ కారంగుల సుమన్, నాయకులు కొక్కుల ప్రదీప్, తోట సుమిత్, సంతు, తదితరులు పాల్గొన్నారు.

## 50 వసంతల స్వర్నోత్సవ సభలను విజయవంతం చేయండి

- పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 16 ( జనం సాక్షి) :** ఈనెల 24 న, ఓయూ లోని ఠాగూర్ ఆడిటరియంలో జరిగే 50 వసంతల స్వర్నోత్సవ సభలను విజయవంతం చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, కళాశాలలో పిడి ఎస్ యు 50 వసంతల స్వర్నోత్సవ సభల" పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడుతూ సంస్థ ఆవిర్భవించి 50 ఏండ్లు అయిన సందర్భంగా అక్టోబర్ 24 న ఓయూ లోని ఠాగూర్ ఆడిటరియంలో జరిగే 50 వసంతల స్వర్నోత్సవ సభలనులి పూర్వ, ప్రస్తుత నాయకులు, విద్యార్థి, విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలనీ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు విలాస్, హరిశ్చంద్ర ప్రసాద్, అరుణ్, సుధీర్,సాయి, వంశీ,కార్తీక్, నాగరాజు, అజయ్, ప్రతిభ, సమీనా,రమ, యోగిత, మరి, మనిషా, రాగిణి, కళ్యాణి, పూజిత, స్వరూప మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు మందలిస్తారేమోనని ఆత్మహత్య



**బెల్లంపల్లి, అ క్టోబర్ 16, (జనంసాక్షి) :** మద్యం తాగి వచ్చానని తల్లిదం డ్రులు మంద లిస్తారేమోనని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన బెల్లంపల్లి మండలం దుబ్బ గ్రామంలో చోటు చేసుకుంది. మృతుని తండ్రి మంచాల రమేష్ తెలిపిన వివరాల ప్రకారం తన పెద్ద కొడుకు మహేష్ దసరా సందర్భంగా తాగి మిత్రులతో మద్యం సేవించి మిత్రులతో ఇంటికి వచ్చాడు. మరుసటి రోజు కుడా అలాగే వచ్చి మేము మందలిస్తామెమోనని భావించి బాత్ రూమ్ లోకి వెళ్లి పురుగు మందు సేవించి ఆత్మహత్య పాల్పడ్డాడు. మృతుని తండ్రి రమేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాళ్ల గురిజాల ఎస్సై రమేష్ తెలిపారు.

## సీఎం అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

- కడియం శ్రీహరికి అభివృద్ధిలో పోటీ పడే దమ్ముందా?
- ఉప ఎన్నికలు వస్తే కాంగ్రెస్ నాయకులే కడియంను ఓడిస్తారు
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 16, ( జనం సాక్షి ) :** ఎస్సీ వర్గీకరణ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చినమాట నిలబెట్టుకోవాలని తెలం గాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవా రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాని కి తల తోకా లేని ముఖ్యమంత్రి ఉన్నాడని, రేవంత్ రెడ్డికి సహచర మంత్రుల సహకారం లేదని, ప్రజాపాల న అని ముందుకు వచ్చిన రేవంత్ రెడ్డి ప్రజా ద్రోహిగా ముద్ర వేసుకున్నాడని అన్నారు.నియోజకవర్గానికి టెక్స్టైల్ పార్క్ రాకుండా చేసిన ద్రోహి కడియం శ్రీహరి అని,లింగంపల్లి రిజర్వాయర్ రాకుండా చేసిన దుర్మా ర్గుడు కడియం శ్రీహరి అని, అభివృద్ధి నిరోధకుడు కడి యం శ్రీహరి అని అభివృద్ధి గురించి మాట్లాడడానికి సిగ్గుండాలని అన్నారు.బిఆర్ఎస్ లో ఉన్నన్ని రోజులు కేసీఆర్ ను పొగుడుతూ,పార్టీ మారిన తర్వాత జిత్తుల మారి నక్కలాగా ప్రవర్తిస్తున్నాడని అన్నారు. కడియం రాజీనామా చేస్తే మళ్లీ పోటీచేసే అవకాశం వస్తుందని, ఉప ఎన్నికలు వస్తే కడియం శ్రీహరిని ఓడించేందుకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని అన్నారు.రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి తుమ్మితే ఊడే ముక్కులా ఉందని అన్నారు. నీతి నిజాయితీ అని చెప్పుకునే కడియం శ్రీహరి దమ్ముంటే రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నుంచి గెలవాలని అన్నారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్, మాజీ జెడ్పీటిసి మారపాక రవి, నాయకులు ఆకుల కుమార్, సరిత, మనోజ్ రెడ్డి, మరపల్లి ప్రసాద్, కుంభం కుమారస్వామి, గుండె మల్లేష్, మహేందర్, అశోక్, శ్రీనివాస్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ కాంపల్లి శంకర్ కు జాయింట్ డైరెక్టర్ సత్కారం



**బెల్లంపల్లి, అక్టోబర్ 16, (జనంసాక్షి) :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ను కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్ సత్కరించారు. బెల్లంపల్లి కళాశాలకు చెందిన పలు అధికారిక పనుల నిమిత్తం బుధవారం ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ మరియు సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు సిసిఈకి వెళ్లారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేశారు. ఇటీవలే బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కాంపల్లి శంకర్ ను జెడి రాజేందర్ సింగ్ అభినందించారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిసిఈ జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్, ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, ఇతర సీసీఈ అధికారులు ఉన్నారు.

## పట్టా లేకున్నా ఆయిల్ ఫామ్ సాగు



**కొత్తగూడ అక్టోబర్ 16 జనంసాక్షి :** ములుగు నియోజకవర్గం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఉమ్మడి మండలాల ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు సబ్సిడీపై ఆయిల్ఫామ్ మొక్కలు అదేవిధంగా డ్రిప్ పంపు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని భూమికి పట్టాలు లేకున్నా కూడా సాగులో ఉన్నటువంటి భూములకు ఆయిల్ ఫామ్ సాగుచేసుకోవడానికి గిరిజనులతో పాటు గిరిజనేతర రైతులకు అవకాశం కల్పించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క కు ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## వనదేవతలకు మంత్రి కొండా సురేఖ మొక్కులు



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 16(జనంసాక్షి) :** జిల్లాలలో కొలువైన వనదేవతలు సమ్మక్క సారక్కలను అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ దర్శించుకున్నారు. మంత్రి కొండా సురేఖ–కొండా మురళీధర్ రావు దంపతులతో పాటు వారి కూతురు సుస్మిత పటేల్, అల్లుడు అభిలాష్, మనవడు శ్రీయాన్ష్ మురళీకృష్ణతో కలిసి అమ్మవార్లను దర్శించుకుని, నిలువెత్తు బంగారం సమర్పించారు. తమ మనవడి తలనీలాలు సమర్పించిన అనంతరం సమ్మక్క సారక్కల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క పూజారులు మంత్రికి అమ్మవార్ల చీరె, పసుపు కుంకుమలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ సమ్మక్క సారక్క జాతరను జాతీయ పండుగగా గుర్తించే దాకా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు వదలదని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన జాతరను దిగ్విజయవంతంగా చేపట్టిందని గుర్తు చేశారు. దేవాదాయ శాఖ తరఫున మంత్రిగా తాను, గిరిజన బిడ్డ, మంత్రి సీతక్క సమ్మక్క సారక్క జాతర ప్రాంత అభివృద్ధి కోసం, సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు. తమ కులదైవమైన సమ్మక్క సారక్కలను ప్రతియేడు దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనించాలని, రాష్ట్ర ఆర్థిక కష్టాలు గట్టెక్కాలని మంత్రి సురేఖ ప్రార్థించారు. రాష్ట్ర ప్రదాత అయిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆశయాల సాధనకు వనదేవతలు శక్తిసామర్థ్యాలను ప్రసాదించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.

## కొమరం భీమ్ వర్ధంతి ఉత్సవానికి భారీ బందోబస్తు ఏర్పాట్లు

- ఎస్‌పి శ్రీనివాసరావు



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని జోడగాట్ గ్రామంలో గురువారం నిర్వహించే కొమరం భీమ్ వర్ధంతి ఉత్సవం సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా పోలీసు అధికారి డివి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం కెరమెరి మండల కేంద్రంలో భీమ్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన పోలీసు అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. బందోబస్తు సందర్భంగా జిల్లా ఎస్పీతోపాటు, ముగ్గురు డిఎస్పీలు, 15 మంది సిఐలు, 28 మంది ఎస్ఐలు, 460 మంది కానిస్టేబుల్ ఇతర సిబ్బంది బంధబ స్తులో పాల్గొంటారని పేర్కొన్నారు.

## కొత్తగా టీచర్ ఉద్యోగం పొందిన కొందరికి ఈడబ్ల్యూఎస్ సమస్య



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 16 (జనం సాక్షి)** ఇటీవల రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉపాధ్యా య పోస్టుల సంబంధించిన అపాయింట్మెంట్ ఆర్డర్లను హైదరాబాదులో ఇచ్చిన సంగతి తెలిసిందే..అయితే బుధవారం నుంచి ఆయా ఉపాధ్యాయ పోస్టులు పొందినటువంటి వారు సంబంధిత ఆర్డర్ కాపీలను తీసుకొని ఏ ఏ పాఠశాలలో తాము చేరాలో తెలుసుకునేందుకు ఆయా జిల్లాల్లో విద్యాశాఖ అధికారు కార్యక్రమాలు నిర్వహించారు.వరంగల్ జిల్లాకు సంబంధించి వరంగల్ జడ్పీ ఆఫీస్ లో ఉపాధ్యాయ పోస్టులను పొందిన అభ్యర్థులు రావడం జరిగింది. ఈ క్రమంలో జిల్లాలో సుమారు ఏడుగురు మంది అభ్యర్థులు ఆర్డర్ కాపీలు తీసుకున్న కూడా ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ లేని కారణంగా వారికి ఏ పాఠశాలలో జాయిన్ కావాలో చెప్పకపోవడంతో కొంత ఇబ్బంది పడ్డారు.ఈ విషయమై టీచర్ పోస్ట్ పొందిన సంగం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన అభ్యర్థి చింతి రెడ్డి నవ్య తన సమస్యను అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి వివరించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ కుటుంబ సభ్యుల ఈడబ్ల్యూఎస్ లేదా వివాహమైనటువంటి వారు భర్త యొక్క ఈడబ్ల్యూఎస్ తీసుకొని తప్పకుండా రావాలని తెలిపారు.అలా తీసుకొని రాని వారిని హోల్డ్ లో పెట్టారని, క్యాన్సల్ చేయలేదని తెలిపారు. ఈ విషయంలో కంగారు పడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

## భవిష్యత్తు కోసం అందరికీ పౌష్టికాహారం



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 16 (జనం సాక్షి)** ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా , కొడిమాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మన భవిష్యత్తు కోసం అందరికీ పౌష్టిక ఆహారం అనే అంశంపై అవగాహన కార్యక్రమం మరియు కరపత్రము ఆవిష్కరణ చేయడం జరిగినది .ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ రతన్ సింగ్ గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మనం తినే ఆహారాన్ని వృధా చేయకుండా అందరికీ లభించే విధంగా ఆహార పొదుపుపై అవగాహన పెంచుకోవాలని లేనియెడల ఆకలి చావులతో అల్మట్టిస్తామని ముఖ్యంగా వివాహాలు శుభకార్యములలో 20 నుండి 30% ఆహారం వృధా అవుతుందని దీనిని అరికట్టవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని ఏ ఒక్కరూ ఆహారం లేక చనిపోవద్దని" ఆకలి న్ని నిర్మూలిద్దాంఆహార భద్రతను సాధిద్దాం "అన్నారు .కళాశాల ప్రిన్సిపల్ భుజంగ రెడ్డి మరియు కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి ముందుగా అన్నం పెట్టడం ఆ తర్వాత అభివృద్ధి చెందుదాం ఈ లక్ష్యంతో ఆహార వృధానే అరికడుతామని 2030 లోపల ఏ ఒక్కరికి ఆహారం దొరకకుండా ఉండకూడదు అని చైతన్యపరిచి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు రతన్ సింగ్ గారు రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి వాసుదేవులు ,డాక్టర్ శ్రీధర్, చండీశ్వర్, జి శ్రీనివాస్ ,అర్చన తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా మాజీ వైస్ ఎంపీపీ స్వప్న లక్ష్మారెడ్డి కూతురు పెళ్లి



**జనం సాక్షి అక్టోబర్16-గోవిందరావు పేట** మండలంలోని పసర గ్రామం కొండ్రెడ్డి చెన్నారెడ్డి ఫంక్షన్ హాల్ లో బుధవారం మాజీ వైస్ ఎంపీపీ సూది రెడ్డి స్వప్న, పిఎసిఎస్ డైరెక్టర్ సూది రెడ్డి లక్ష్మారెడ్డి ల కూతురు వివాహం ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ వివాహానికి పలు రాజకీయ పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జిల్లా మాజీ జెడ్పి చైర్ ర్సన్ బడే నాగజ్యోతి మండల మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ ల తోపాటు పలు రాజకీయ పార్టీల మండల అధ్యక్ష కార్యదర్శులు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు, వార్డు సభ్యులు హాజరయ్యారు. అందరి ఆశీర్వాదాల మధ్య అంగరంగ వైభవంగా వివాహం జరిగింది.

## విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు



**ఖానాపూర్ అక్టోబర్ 16 (జనంసాక్షి)** ఇటీవల నిర్వహించిన డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన ఏడుగురు ఉపాధ్యాయులను మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాలకు కేటాయించారు. బుధవారం ఆరుగురు ఉపాధ్యాయులు తమ విధి నిర్వహణ పత్రాలను ప్రధానోపాధ్యాయుడు నరేందర్ కు అందజేశారు. విధి నిర్వహణ పత్రాలు అందజేసిన వారిలో సోషల్ ఆర్.కిషన్, ఎం.చందన, సైన్స్ ఎండి రఫీ, సిహెచ్.విజయ్ కుమార్, మ్యాథ్స్ సయ్యద్ ఫరాజ్, జె.లక్ష్మణరావు లు ఉన్నట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.

# మహిళల హక్కులకై ఉద్యమిద్దాం

### అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల



**తొర్రూరు టౌన్, అక్టోబర్ 16 (జనం సాక్షి)** దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రగల్భాలు పలుకుతున్న ప్రభుత్వాలు మహిళల పై జరుగుతున్న అత్యాచారాలు దాడులను నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని... మహిళల ను ఐక్యం చేసి మహిళల హక్కులకై ఉద్యమించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయం పైన 2వ ఐద్వా మండల మహాసభ సందర్భంగా సంఘం సీనియర్ సభ్యురాలు పొడగంటి ఎల్లమ్మ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంగం మండల అధ్యక్షురాలు బోర మణమ్మ అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో గాడిపెల్లి ప్రమీల మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలను నియంత్రించడంలో విఫలం కావడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం అత్యాచారాలు చేసిన వారిని కాపాడుతూ సన్మానాలు చేయడం విడ్డూరమని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ప్రవేశపెట్టిన కొన్ని ప్రత్యేక చట్టాలు క్రింది స్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలు ప్రతి మహిళకు 2500 రూపాయల నగదు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పెంచి ఇవ్వడంతోపాటు తులం బంగారం అందజేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేసి మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. అక్టోబర్ 21, 22, 23 వ తేదీలలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే ఐద్వా రాష్ట్ర మహాసభలను మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవ ంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐద్వా తొర్రూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలుగా బోర మణెమ్మ, కార్యదర్శి బొల్లం మమత, ఉపాధ్యక్షురాలు, పెరుమాండ్ల సరోజన, సహాయ కార్యదర్శి పొడగంటి ఎల్లమ్మ, కోశాధికారి యనమాల శైలజ, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి ప్రకటించారు. ఈ మహాసభలో సంఘం సభ్యులు దొమ్మాటి యాకమ్మ, తిమ్మిడి రమ, రమాదేవి, గుద్దేటి స్వరూప, ధరావత్ సునీత, డొనుక ఏకాంత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలు బోగస్



**పెద్దవంగర అక్టోబర్ 16(జనం సాక్షి )**మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య,ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీలను రద్దు చేసి గ్రామ సభల ద్వారా ఎన్నిక చేయాలనిపెద్దవంగర ఎంపీడీవో మరియు తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ పాలన కొనసాగుతుందని నిలువెత్తు నిదర్శనం ఇందిరమ్మ కమిటీలు అని అన్నారు.ఇందిరమ్మ కమిటీలు మీ పార్టీల మెప్పుకోసం అయితే, పేదల పక్షాన కొట్లాడటానికి సిద్ధమవుతామని తెలిపారు.గ్రామ సభల ద్వారా కమిటీలు ఎన్నుకోవాలి అన్నారు .ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు గతంలో ఇందిరమ్మ ఇండ్లలో భారీ కుంభకోణం జరిగాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వెనుకదాసుల.రామచంద్రయ్య శర్మ మండల బిఆర్ఎస్ నాయకులు శ్రీరాం.సుధీర్ మాజీ సర్పంచ్లు దుంపల .జమున-సమ్మయ్య గూగులోతు.పటేల్ నాయక్ ధరవతు.రాజేందర్ నూనవత్. లక్ష్మీ-బాలు నాయక్ విశ్వనాధుల. జ్ఞానేశ్వర చారి దంతాలపల్లి. సాయిలు జాటోతు. చిలకమ్మ హేమని మండల పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల.వెంకన్న తొర్రూరు పాల కేంద్రం చైర్మన్ రాసాల.సమ్మయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు రెడ్డబోయిన.గంగాధర్ కేశబోయిన.కుమారస్వామి బానోతు.శ్రీనివాస్ ప్యాక్స్ డైరెక్టర్ అనపురం.రవి గ్రామ కార్యదర్శులు శివరాత్రి.సోమనర్సయ్య ధరావతు.అంజి జటోతు.సీతారాం రాంపాక. నారాయణ మాజీ ఉపసర్పంచ్లు మొర్రిగాడుదుల.శ్రీనివాస్ శ్రీరాం. రాము మండల ఎస్సి సెల్ అధ్యక్షులు చిలుక.భిక్షపతి గ్రామ యూత్ అధ్యక్షులు దేశెట్టి.మహేష్ యూత్ ప్రధానకార్యదర్శి కూతురు. అనుదీప్ యూత్ నాయకులు జటోతు.శంకర్ నిమ్మల. కార్తీక్ పస్తల. వెంకటయ్య శివరాత్రి పల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## పత్తిలో తేమ 18 శాతం గా నిర్ణయించి కొనుగోలు చేయాలి



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 16 (జనం సాక్షి)** సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పత్తిలో18, శాతం తేమ పెంచడం గురించి రైతు సంఘాల నాయకులు వరంగల్ జిల్లా జాయింట్ కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ ) అధికారులు పత్తికి మద్దతు ధర క్వింటాలుకు 7525 గా ప్రకటించారని అయితే ఈ ఖరీఫ్ సీజన్లో ముందుగానే వర్షాలు ప్రారంభమై నేటి వరకు కూడా పడుతున్నాయని దీనివల్ల పత్తికి తెగులు సోకి దిగుబడి రాక రైతులు పంట నష్టపోయారని పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదని వారన్నారు ఈ స్థితిలో సీసీఐ వారు 12 శాతం లోపు తేమ ఉంటేనే పత్తి కొనుగోలు చేస్తామని ప్రకటించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని వారు తెలిపారు. సీసీఐ అధికారులు మార్కెట్లో పత్తి కొనుగోలు ప్రారంభించకపోవడంతో మార్కెట్లోని ప్రైవేటు వ్యాపారస్తులు దీనిని ఆసరా చేసుకొని మద్దతు ధర కంటే తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నారని దీనివల్ల రైతు క్వింటాలుకు 1000 రూపాయల నుండి 2000 వరకు రైతులు నష్టపోతున్నారని, వెంటనే కొనుగోలు ప్రారంభించాలని సీసీఐ అధికారులను వారు డిమాండ్ చేశారు. పత్తి 18 శాతం వరకు పెంచుటకు కేంద్ర, టెక్స్టైల్ శాఖ మంత్రి కి తమ డిమాండ్ తో కూడిన వినతి పత్రం పంపించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ని వారు కోరారు.జిల్లా జాయింట్ కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇచ్చిన వారిలో సోమిడి శ్రీనివాస్ రాచర్ల బాలరాజు చిర్ర సూరి సుధమల్ల భాస్కర్ ఆబర్ల రాజన్న ఐత నగేష్ నున్న అప్పారావులు ఉన్నారు.

# కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్స్ పంపిణీ

## ఎమ్మెల్యే మురళి నాయక్



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 16 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌడ సంఘం కులస్తుల కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్స్ మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మంది గౌడ కార్మికులు తాటి చెట్టు ఎక్కే క్రమంలో వారి యొక్క ప్రాణాలను కోల్పోతున్నారని, అదే విధంగా కుటుంబానికి భారంగా మారుతున్న వేల ఎన్నో ప్రభుత్వాలకు విన్నవించుకున్న పట్టించుకోలేదనీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గౌడ కార్మికులకు 13 వేల రూపాయల విలువ గల కిట్స్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టితో గీత కార్మికులకు ఆపన్న హస్తంగా వారి యొక్క రక్షణే ధ్యేయంగా గౌడ సంఘం కల్లుగీత కార్మికులకు 104 మందికి ఈ యొక్క సేఫ్టీ కీట్స్ ను పంపిణీ చేయడం అనేది చాలా ఆనందకరమని, హర్షనీయమని ప్రశంసించారు. అదేవిధంగా కల్లుగీత కార్మికులు చెట్లు ఎక్కేటప్పుడు పలు జాగ్రత్తలను వహించాలని అలాగే వారి యొక్క రక్షణను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇంత మంచి బృహత్తరమైన కార్యక్రమానికి నాంది పలికినందుకు చాలా రాష్ట్ర కల్లుగీత కార్మికులు గౌడ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అదేవిధంగా గీత కార్మిక లబ్ధిదారులు మాట్లాడుతూ మాకు ఉపయోగపడే విధంగా ఏనాడు ఏ ప్రభుత్వం చేయనిది ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం చాలా హర్షణీయమన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతుగా నిలుస్తామని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు వివిధ మండలాల అధ్యక్షులు లబ్ధిదారులు గౌడ సంఘ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిస్సాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్బు ప్రధాన లక్ష్యం



**పెద్దవంగర అక్టోబర్ 16(జనం సాక్షి )**నిస్సాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్బు ప్రధాన లక్ష్యం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారి ఏదునూరి శ్రీనివాస్ రేణుక రాపోలు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల లో వడ్డేకొత్తపల్లి గ్రామంలో ప్రపంచ ఆహార దినోత్సవం పురస్కరించుకొని. స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల వర్షాలు వరదలు వచ్చి నష్టపోయిన వడ్డేకొతపల్లి గ్రామంలో తాటిపాముల రేణుక,మాలోతు సోమల అయినా నిరుపేదలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎదునూరి శ్రీనివాస్ రేణుక రాపోలు శ్రీనివాస్ మాట్లాడుతూ.మండల లైన్స్ క్లబ్ సేవలను విస్తృతపరచడానికి కృషి చేస్తున్నామని ప్రతి ఒక్కరు లైన్స్ క్లబ్ లో సభ్యులుగా ఉండి సేవ చేయుటకు ముందుకు రావాలని మండలంలో నిస్సాయ స్థితిలో ఉండి నిరుపేదలుగా ఉన్నటువంటి వారిని లైన్స్ క్లబ్ దృష్టికి తీసుకు వస్తే వారికి సహాయం చేయడానికి ముందు వరుసలో ఉంటామని తెలిపారు ప్రపంచ ఆహార దినోత్సవం ప్రతి సంవత్సరం జరుపుకోవడం జరుగుతుందని ఎఫ్ ఏ ఓ భారత ఆహార సంస్థ నివేదిక ప్రకారం 19 79 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరము వరల్డ్ ఫుడ్ డే సెలబ్రేషన్ నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరి శ్రేయస్సు మరియు గౌరవాన్ని నిర్ధారిస్తూ అందుబాటులో ఉండే పోషకమైన సరసమైన మరియు స్థిరమైన ఆహారం కోసం ప్రాథమిక మానవ హక్కును నొక్కి చెబుతుంది ఆకలిని అంతం చేయడానికి ప్రతి ఒక్కరు పౌష్టిక వైరమైన ఆహారాన్ని అందే విధంగా పంటలు పండించాలని పంటల్లో రసాయన రహిత ఆహారాన్ని తీసుకున్నట్లయితే ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా నష్టపోకుండా ప్రతి కుటుంబం సంతోషంగా జీవిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు లక్ష్మీనారాయణ,గూడెం వెంకటేశ్వర్లు మల్లికార్జున చారి ముత్తినేని శ్రీనివాస్ ఎం శ్రీనివాస్ సుభాష్ చంద్రబోస్ గూడ వెంకటేశ్వర్లు,ఎడవల్లి మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికే సీఎం కప్

## క్రీడాజ్యోతిని ప్రారంభించిన కలెక్టర్ సత్య శారద



**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 16 (జనం సాక్షి)** గ్రామీణ స్థాయి నుండి యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ లో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. సీఎం కప్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి ర్యాలీ బుధవారం ఉదయం వరంగల్ కు చేరుకుంది. క్రీడాజ్యోతి ర్యాలీకు వరంగల్ లోని పోచమ్మ మైదానం వద్దజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, డిసిపి రవీందర్ ఘన స్వాగతం పలికిన అనంతరం ర్యాలిని ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు త్వరలో నిర్వహిస్తున్న సీఎం కప్గురించి చైతన్యం కల్పించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి ఎక్కువ క్రీడాకారులు పాల్గొనే విధంగా అవగాహన కల్పించడమే ర్యాలీ ముఖ్యఉద్దేశ్యమని అన్నారు. మన జిల్లా నుండి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులు తయారు కావాలని, ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో మన జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. గ్రామీణ స్థాయి నుండి యువత పెద్ద ఎత్తున సీఎం కప్ క్రీడలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీఎం కప్ టార్చ్ ర్యాలీపోచమ్మ మైదానం నుండి ఎం జి ఎం మీదుగా హనుమకొండవేయి స్తంభాల దేవాలయం వరకుఅట్టహాసంగా సుమారు 800 మంది క్రీడాభిమానులతో క్రీడాజ్యోతి ర్యాలీ సాగింది. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సీఎం కప్ క్రీడా జ్యోతిని వేయి స్తంభాల దేవాలయం వద్ద హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపిలు రవీందర్, షేక్ సలిమా, జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్యాట్రన్ వరద రాజేశ్వర్ రావు, జనరల్ సెక్రెటరీ కైలాష్ యాదవ్, పెట్టా అసోసియేషన్ అధ్యక్షుడు వెంకన్న, కార్యదర్శి రఘువీర్, స్థానిక ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, వివిధ క్రీడా సంఘ బాధ్యులు, పాఠశాలల పిటి, పిఈటీలు సిబ్బంది, క్రీడాకారులు, యువతి, యువకులు, విద్యార్థి, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలికిన పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ



**మరిపెడ అక్టోబర్ 16 (జనం సాక్షి)** డీఎస్సీ 2024 ద్వారా నియమితులై మరిపెడ మండ లానికి విచ్చేసిన నూతన ఉపాధ్యాయులకు పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ ఘనంగా స్వాగతం పలికినట్లు పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్ష,కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి, లింగాల మహేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా మరిపెడ మండలానికి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు 19 మంది,స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు 07 మంది నియమితులు కావడం జరిగిందని వారికి మరిపెడ మండల శాఖ పక్షాన హెల్ప్ డెస్కు ఏర్పాటు చేసి వారికి కావాల్సిన జాయినింగ్ పత్రాలు అందజేసినట్లు తెలిపారు. నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలికి వారికి పిఆర్టీయూ సభ్యత్వాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ బాధ్యులు దోమల లింగయ్య, అబ్బూరి. సునీల్, గండి.కరుణాకర్,గుర్రం.వెంకన్న, గుగులోత్.వెంకన్న, గుండ్ల. వెంకన్న, మంగీ లాల్,గుగులోత్ రవి,హరి,కేదారి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో సూడి గేదె మృతి



**మరిపెడ అక్టోబర్ 16 ( జనంసాక్షి)** విద్యుదఘాతంలో సూడి గేదె మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం... మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన రైతు సారంగుల వెంకన్న ఉదయం గేదెను మేత కోసం పొలం వద్దకు తీసుకెళ్ళాడు. ఇటీవల వీచిన ఈదురుగాలులకు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. మేతకు వెళ్లిన గేదె పత్తి చేనులో తెగిపడి ఉన్న విద్యుత్ తీగలకు ప్రమాదవశాత్తు తగిలింది. దీంతో విద్యుత్ షాక్ గురై సూడి గేదె అక్కడి అక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ రూ. 90 వేలు ఉంటుందని రైతు బోరున విలపించాడు. గేదె మృతి చెందడంతో ఉపాధి కోల్పోయామని తమను ఆదుకోవాలని రైతు సారంగుల వెంకన్న ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.

# వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలు అందించాలి

## సీఐ మహేందర్ రెడ్డి



**పాలకుర్తి,అక్టోబర్16 (జనం సాక్షి )**వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను అందించేం దుకు షాపింగ్ మాల్ యజమానులు కృషి చేయాలని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు, బుధవారం మండల కేంద్రంలోని వనమాల షాపింగ్ మాల్ లో దసరా పండుగ సందర్భంగా వినియోగదారులను ప్రోత్సహిం చేందుకు లక్కీ డ్రా బహుమతులు అందించేందుకు వనమాల షాపింగ్ మాల్ యజమానులు వనమాల సతీష్, వనమాల ఆంజనేయులు ఆధ్వర్యంలో లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహిం చారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్ తో కలిసి హాజరై లక్కీ డ్రా విజేతలను ప్రకటించారు, మొదటి బహుమతి 250 గ్రాముల వెండి చింతల ఎలేంద్ర గెలుచుకోగా, రెండవ బహుమతి ఫ్రిడ్జ్, రుద్రాజు ఊర్మిళ గెలుచుకోగా, మూడవ బహుమతి ఎల్ఈడి టీవీ లకావత్ సునీత, లు గెల్చుకున్నారు, వీటితోపాటు 15 రకాల కన్సలేషన్ బహుమతులు అందజేశారు, ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా ల్లోని కస్టమర్లకు నాణ్యమైన వస్త్రాలను అందించేందుకు వనమాల షాపింగ్ మాల్ యజమాన్యం దోహదపడుతుందన్నారు, కస్టమర్లను ప్రోత్సహించేందుకు లక్కీ డ్రా కూపన్ బహుమతులను అందించడం అభినందనీయం అన్నారు, ఈ కార్యక్రమంలో కస్టమర్లు తమ్మి రాంబాబు, పెనుగొండ రమేష్, తదితరులు ఉన్నారు,

# పిచ్చికుక్కల దాడిలో నలుగురికి గాయాలు



**భీమదేవరపల్లి:అక్టోబర్16(జనం సాక్షి)** పిచ్చి కుక్కల దాడిలో నలుగురు గాయాలు ఈ ఘటన భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మార్కెట్ సమీపంలో బుధవారం పిచ్చి కుక్కలు దాడి చేయడంతో నలుగురికి గాయాల య్యాయి. కాగా మార్కెట్ లోని దుకాణాల దారులు వ్యర్థ పదార్థాలు సమీపంలో పారవేయడంతో కుక్కలు అధికంగా ఉంటున్నాయని,అవి రాత్రి వేళ వాహనదారులపై బాటసారిలపై దాడులు కూడా చేస్తున్నాయన్నారు. అరికట్టాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందని గ్రామ ప్రజలు వాహనదారులు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ధరణి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**నల్లబెల్లి అక్టోబర్ 16 (జనంసాక్షి):** నల్లబెల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా కానిస్టేబుల్ ధరణి ప్రమాదవశాత్తు మృతి చెందగా ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు ధరణికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి ఎంతో కష్టపడి పోలీస్ ఉద్యోగాన్ని సాధించి విధులు నిర్వర్తిస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని మృతి చెందడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ధరణి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. అలాగే రూ. 25 లక్షల ఎక్స్గ్రేషియాను ప్రకటించాలని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లును ఉచితంగా నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాగేల్లి ప్రకాష్, తోకల మల్లయ్య, ఉప్పుల భద్రయ్య, మల్లేశం, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ



**తొర్రూరు టౌన్, అక్టోబర్ 16 (జనం సాక్షి)** తొర్రూరు,పెద్ద వంగర మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మిషన్ భగీరథ శాఖ ఏఈ పి.వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని మిషన్ భగీరథ కార్యాలయంలో మంచినీటి సహాయకులకు నీటి సరఫరా పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నీటి సరఫరా చేసేందుకు గ్రామానికి ఒకరు చొప్పున ఎంపిక చేసి చేతిపంపుల నిర్వాణ,నల్లాల లీకేజీలు, బోర్లు,బావులలో ఉన్న మోటర్లు, స్టార్టర్లు, వైర్లు, ఫీజులపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.గ్రామాలలో నాణ్యమైన నీటిని ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ పెద్ద వంగర ఏఈ యాకుబ్ పాషా,ల్యాబ్ టెక్నీషియన్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ తొర్రూరు ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లకు బాధితుల తరలింపు



**తొర్రూరు టౌన్ ,అక్టోబర్ 16 (జనం సాక్షి)** బుధవారం నాడు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వారి ఆధ్వర్యంలో లయన్ నవీన్ కుమార్ అధ్యక్షతన అమ్మపురం మరియు తొర్రూరులో కంటి సమస్యతో బాధపడుతున్న 30 మంది వృద్ధులను పరీక్షించి ఉచిత ప్రయాణ, భోజన వసతితో హైదరాబాదులోని శంకర హాస్పిటల్ లో క్యాటరాక్ట్ ఆపరేషన్ చేయించుటకు తీసుకువెళ్లడం జరిగింది .ఈ కార్యక్రమంలో పిఆర్సి డాక్టర్ ఆరుట్ల వేణుగోపాల్ చైర్మన్ ఫర్ హెల్త్ క్యాంప్స్, ఐ క్యాంప్ చైర్మన్ లయన్ కోటయ్య గారు ప్రధాన కార్యదర్శి లయన్ రమేష్, కోశాధికారి లయన్ శంకర్, జలీల్ మరియు వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, అక్టోబర్ 16, (జనంసాక్షి )**బెల్లంపల్లి పట్టణం కాంటా చౌరస్తాలో బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో 285వ సారి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేటి కార్యక్రమం జనహిత సేవా సమితి సభ్యుడు ఆడేటి శ్రీనివాస్ జ్ఞాపకార్థం జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ మా సహచర సభ్యులు ఆడేటి శ్రీనివాస్ అకాల మరణానికి చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి జ్ఞాపకార్థం జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ అన్నదాన కార్యక్రమం లో యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల రమాదేవి, గౌరవ సలహాదారులు సాంబారి నర్సయ్య, కందుల రాజన్న కార్యవర్గ సభ్యులు బియ్యాల అంజయ్య, డోలి సుకుమార్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధంకండి సిపిఎం



**పాలకుర్తి అక్టోబర్ 16 (జనంసాక్షి)** పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై పోరాటాలకు సిపిఎం కార్యకర్తలు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్యలు అన్నారు. బుధవారం పాలకుర్తి మండలంలోని బొమ్మ ర గ్రామంలో శాఖ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు సోమసత్యం అధ్యక్షత వహించగా శాఖ మహాసభల సూచికగా సిపిఎం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని తెలియజేశారు. సిపిఎం పార్టీ ధనికులపార్టి కాదని అట్టడుగు వర్గాల పేద ప్రజల కార్మికుల శ్రామికుల పార్టీ అని అన్నారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టడమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువకులు గుర్తించి ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దేశంలో నేడు మతతత్వం పెచరెల్లి పో తుందన్నారు. బిజెపి ప్రభుత్వం పరిపాలన ప్రభుత్వ కార్యక్రమాల్లో మతవిద్వేశాలను రెచ్చగొడుతూ పాలన సాగిస్తున్నారని విమర్శించారు .గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ ఎదుగుదలకు కార్యకర్తలు తోడ్పడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మాసంపల్లి నాగయ్య, ఒగ్గుల కొమురయ్య, ఏనుగ తల సోమన్న, దండబోయిన కొముం య్య, గుర్రం మల్లేష్, మాన్పాటి జంపయ్య, మాద్రాజు రజిత, చినురి యాదమ్మ, గుర్రం కుమార్, ఒగ్గుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. బొమ్మెర నూతన శాఖ కార్యదర్శిగా సోమసత్యంపాలకుర్తి మండల ంలోని బొమ్మర శాఖ మహాసభ శుక్రవారం నిర్వహించారు. ఈ మహాసభలో సిపిఎం శాఖ కార్యదర్శిగా సోమసత్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మర గ్రామంలో సిపిఎం పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేసి ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తానని తెలిపారు.

## నియమానుసారంగా ఇందిరమ్మ కమిటీలు నియమించాలి



**రాయపర్తి,అక్టోబర్ 16(జనంసాక్షి):**మండలంలో ఇందిరమ్మ కమిటీలు అధికారికంగా గ్రామ సభల ద్వారా నిర్ణయించాలని తహసిల్దార్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందించారు .నియమ నిబంధనల ప్రకారం ప్రజాస్వామ్య బద్దంగా అధికారులు గ్రామాలలోకి వచ్చి గ్రామ సభ ఏర్పాటు చేసి దాని ద్వారా వచ్చిన కమిటీలు ప్రభుత్వంకు ప్రతిపదించాలని అనధికారికంగా పార్టీల తరపున ఏకపక్షముగా వచ్చినవి ప్రభుత్వంకు ప్రతిపదినాలు పంపించవద్దు అని బీఆర్ఎస్ నాయకులు కోరారు.చట్ట విరుద్ధంగా చేసినట్లు ఐతే ప్రజాల మద్దతు ఉండదు,నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,రాయపర్తి మండలం మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,బొడ్డు రంగయ్య,బద్రు నాయక్,అనిరెడ్డి యాకుబ్ రెడ్డి,చిన్నల యాకయ్య,చిన్నల ఉప్పలయ్య,తోట నర్సింగం, చందు రామ్,చందు సతీష్,మండల శ్రీధర్,గూబ అశోక్,ఉబ్బని సింహాద్రి,పిరని వెంకన్న,దాసరి శ్రీనివాస్,కొమ్ము రాజు,బాలు నాయక్,ఐత రవి,పిరని రవీందర్,నేతవత్ శ్రీనివాస్,ఉబ్బని మధు,ఐత జంపి,ఎండీ బషీర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి




**పాలకుర్తి అక్టోబర్ 16 (జనంసాక్షి)** రాష్ట్ర విద్యా పరిరక్షణ కమిటీ పిలుపుమేరకు ఈనెల 20న జిల్లాలో నిర్వహించ తలపెట్టిన విద్యా పరిరక్షణ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశానికి పౌర సమాజాన్ని ఆహ్వానిస్తూ మండల విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పోతుగంటి నరసయ్య చేతుల మీదుగా కరపత్రం విడుదల చేశారు, ఈ కార్యక్రమంలో మండల విద్యా పరిరక్షణ కమిటీ బాధ్యులు చిదురాల శ్రీనివాస్, మాట్లాడుతూ విద్యా కార్పోరేటికరణను, కేంద్రీకరణను, కాషాయీకరణను ప్రోత్సహించే జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించి పాఠశాల విద్యా వ్యవస్థను ధ్వంసం చేసే విధానాన్ని మానుకోవాలని విద్యకు కేంద్రం 10% నిధులను, రాష్ట్రం 20 శాతం నిధులను కేటాయించి రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి పరచాలని అశాస్త్రీయమైన జీవో నెంబర్ 25 ను ఉపసంహరించి ప్రతి పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయ పోస్టు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయ నియామకాన్ని చేపట్టి 30 వేల ప్రభుత్వ పాఠశాలలో సమగ్ర మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరచాలని అదేవిధంగా పర్యవేక్షణ పదవులైన ఎంఈఓ, డిప్యూటీ డి ఈ ఓ ,డి ఈవో ,డైట్ కళాశాల లెక్చరర్ పోస్టుల నుండి మొదలుకొని యూనివర్సిటీ స్థాయిలో అన్ని పోస్టులను నియమించి తెలంగాణ విద్యా వ్యవస్థను అభివృద్ధి పరచాలని విద్యా పరిరక్షణ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో మండల విద్యా పరిరక్షణ కమిటీ బాధ్యులు పి వెంకట్ నర్సయ్య, ఎండి షరీఫ్ ,ఎం శ్రీనివాసు, ఎస్ శేషగిరిరావు ఈ కమలాకర్ రెడ్డి డి సూర్య ప్రకాష్ ఎస్ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో వైద్య శిబిరం



**బెల్లంపల్లి, అక్టోబర్ 16, (జనంసాక్షి )** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం కొత్తూరు గ్రామంలో బుధవారం నెన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో విషజ్వరాలు ఎక్కువగా ఉండడంతో రక్త నిర్ధారణ పరీక్షలు చేసి వివిధ రోగాలతో బాధపడుతున్న 63 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మాత్రలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అనిల్ కుమార్, ఎంఎల్హెచ్పి సౌమ్య రాణి, ఏఎన్ఎం అమృత, ఆశా కార్యకర్త చంద్రకళ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ జలీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పాత కక్షలను దృష్టిలో ఉంచుకొని గొడ్డలితో దాడి



**బెల్లంపల్లి, అక్టోబర్ 16, (జనంసాక్షి )**బెల్లంపల్లి మండలంలోని బట్వాన్పల్లి గ్రామంలో సింగతి నరేందర్ అనే వ్యక్తిపై పాత కక్షలను దృష్టిలో ఉంచుకొని దాడి చేశారని బాధితుడు ఆరోపించాడు. మంగళవారం నరేందర్ పాత ఇంటి వద్దకు వెళ్ళినప్పుడు ఇంటి వద్ద ఉన్న జామ చెట్టు జామకాయలు కోసుకొని తిరిగి వస్తుండగా ఉద్దేశపూర్వకంగా వెళ్లేటప్పుడే గొడ్డలి,కర్రలతో కొందరు వ్యక్తులు ఉండగా అది గమనించకపోగా తిరుగు ప్రయాణంలో బైక్ తీసుకొని వస్తుండగా తనపై పెద్ద కర్రను విసరడంతో ఒకేసారి తన ద్విచక్ర వాహనం పై నుండి కింద పడిపోయాడని వెంటనే చేతిలో ఉన్న గొడ్డలతో తన మీదకు వచ్చి సింగతి మల్లేష్ అలియాస్ బాపన్న అనే వ్యక్తి దాడి చేయగా చేతితో ఆపే ప్రయత్నం చేసిన నరేందర్ అనే వ్యక్తి తప్పించుకోలేక తీవ్రంగా గాయపడ్డాడు. దీనికి తోడు అతని కొడుకు అయినా సింగతి ఉమాకర్ అనే వ్యక్తి అతనిని కాపాడతాడు అనుకుంటే కాపాడకపోగా తండ్రికి సపోర్ట్ చేస్తూ చేతిలో ఉన్న గొడ్డలి తీసుకొని అతను కూడా నరేందర్ మీద దాడికి దిగాడు, ఇది గమనించిన ఇరుగుపొరుగువారు వచ్చేసరికి తనకు జరగాల్సిన నష్టం జరిగిందని అతని భుజం వెనుక భాగంలో,చెవి దగ్గర, చేతికి తీవ్ర గాయాలై, రక్తస్రావంతో బట్టలు తడిచిపోవడంతో గ్రామస్తులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. మంచిర్యాలలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలుపగా దీనికి పెరిక పల్లి, బట్వాన్ పల్లి గ్రామాలకు చెందిన కొందరు రాజకీయ నాయకులు పూర్తి మొత్తంలో పరోక్షంగా ఉండి దీనిపై కేసు కాకుండా ప్రయత్నాలు చేశారని, అధికార బలం చూసుకొని పాత ఎలక్షన్ కి సంబంధించిన విషయాలను దృష్టిలో పెట్టుకొని తనపై వ్యక్తిగతంగా దాడి చేశారని ఆరోపించాడు. నరేందర్ కుటుంబానికి ఎటువంటి భూతగాదాలు, ఆస్తి తగాదాలు లేవు కేవలం రాజకీయ దురుద్దేశంతో అధికార బలం అండ చూసుకుని వ్యక్తిగత దాడి చేశారని దీనికోసం సంవత్సర కాలంగా ఎదురుచూస్తున్నారని తనని తన కుటుంబాన్ని చంపేస్తామని బెదిరిస్తున్నారని హైదరాబాదులో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నానని, ఇలా దాడి చేయడం తగదని తనపై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి న్యాయం చేయాలని బాధిత సింగతి నరేందర్ వేడుకున్నాడు.

## బండి సాంబయ్య నివాళులర్పించిన రజక సంఘం నాయకులు



**ములుగు బ్యూరో,అక్టోబర్16(జనం సాక్షి):-**ములుగు మండలంలోని సర్వాపురం గ్రామంలో రజక కుటుంభానికి చెందిన బండి సాంబయ్య ఇటివలే అనారోగ్యంతో మృతి చెందగా వారి దశదిన కర్మకు ములుగు జిల్లా రజక సంఘం నాయకులు హాజరై నివాళ్ళు అర్పించి ,50 కిలోల బియ్యని వారి కుటుంభానికి అందించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా రజక సంఘం నాయకులు నేరెళ్ళ శంకర్, పావురాల బిక్షపతి,జాలిగం శ్రీనివాస్ మరియు ములుగు మండల ఉపాధ్యక్షుడు గుడెల్లి ఓదెలు,రజక నాయకులు చాపర్తి రాజు,ములుగు మండల మహిళఅధ్యక్ష్యురాలు బండి అరుణ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను మార్చాలని మంత్రి సీతక్కకు డివైఎఫ్ఐ వినతి పత్రం



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి)**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ను మార్చాలని డివైఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి గుడిసెల కార్తీక్ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ కార్యకర్తలు మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. బుధవారం జిల్లాలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వచ్చిన మంత్రికి వారు వినతిపత్రం అందజేశారు. గత మూడు నెలలుగా విద్య, వైద్య రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్కు అనేకసార్లు విన్నవించినప్పటికీ పడిచెవిన పెడుతున్నారని అన్నారు. దీంతో పాఠశాలలు, కళాశాలలో మౌలిక సదుపాయాలు, అధ్యాపకులు లేకపోవడంతో విద్యారంగం కుంటుపడుతుందని మంత్రికి వివరించారు. అలాగే కేజీబీవీ, మోడల్ కళాశాల మౌలిక సదుపాయాలు కల్పించాలని మంత్రిని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత తీర్చాలని, ఉన్న డాక్టర్లు సైతం విధులు సక్రమంగా నిర్వహించడం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాలో పరిపాలన పూర్తిగా స్తంభించిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### కొయ్యూరు లో కార్డెన్ అండ్ సెర్చ్ లో కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి



**మల్హార్,అక్టోబర్ 16(జనంసాక్షి)**యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు.మండలంలోని కొయ్యూరు గ్రామంలో కాటారం సిఐ నాగార్జున రావు, కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ లతో కలిసి కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి అనుమానాలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు లేని వాటిని సీజ్ చేశారు. అనంతరం గ్రామంలోని ప్రదాన కూడలి వద్ద ప్రజలతో డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వెంట కొయ్యూరు, కాటారం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శబరిమలకు అయ్యప్ప భక్తుల పాదయాత్ర



**నస్పూర్, అక్టోబర్ 16, (జనం సాక్షి):** నస్పూర్ మున్సిపాలిటీ పరిధి లోని శ్రీరాంపూర్ కాలనీకి చెందిన అయ్యప్ప భక్తులు ఖమ్మం ఐలయ్య,బోడ రామకృష్ణ లు అయ్యప్ప మాలలు ధరించి శ్రీ భక్తాంజనేయ ఆలయం నుండి బుధవారం శబరిమలకు మహా పాదయాత్ర ద్వారా బయలుదేరారు.ఈ యాత్రను అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ (ఏబిఏపి) జాతీయ ప్రధాన కార్యదర్శి బేతి తిరుమల్ రావు,నరహరి శర్మ గురు స్వామి,టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి లు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా పాదయాత్ర చేస్తున్న ఐలయ్య ,రామకృష్ణలు మాట్లాడారు. శబరిమలకు 1400 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తున్నామని,కరీంనగర్ నుంచి గడప నాగరాజు గురుస్వామి ఆధ్వర్యంలో పంబానదికి చేరి అయ్యప్ప స్వామిని 45వ రోజు దర్శించుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏబిఏపి జిల్లా అధికార ప్రతినిధి భాస్కర్ల రాజేశం,జిల్లా కార్యదర్శి సిరిపురం రాజేశం,శ్రీరాంపూర్ అధ్యక్షు డు బొడ్డు లక్ష్మణ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సాదు వీరభద్ర స్వామి, ఆలయ కమిటీ చైర్మన్ మల్లెత్తుల రాజేంద్రపాణి,సేవా సన్నిధానం ఉపాధ్యక్షుడు సంకెనపల్లి కార్యదర్శి ముల్కల రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన చైర్ పర్సన్



**బెల్లంపల్లి, అక్టోబర్ 16, (జనంసాక్షి )**బెల్లంపల్లి పట్టణం 11, 10, 28, 20 వార్డులలో బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ పనులను ప్రారంభించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు 11వ వార్డు గుంతమ్మ గుట్ట నుంచి పోచమ్మ చెరువు వరకు 5 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు, 10, 28 వార్డులలో మూడు లక్షల నిధులతో సైడ్ డ్రైనేజీ పనులు, 20వ వార్డులో మూడు లక్షల రూపాయల నిధులు మంజూరు కావడంతో పనులు ప్రారంభించినట్లు చైర్ పర్సన్ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాటాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పట్టణాల్లో మౌళిక సదుపాయాలు కల్పించడంలో ముందుందని అన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కృషితో బెల్లంపల్లి పట్టణాన్ని అతి సుందరంగా నిర్మించుకుందామని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డీఈ ఏఈ సందీప్, టీఓ అశ్రీత్, వార్డు కౌన్సిలర్లు కొక్కెర చంద్రశేఖర్, గోసిక రమేష్, కెమిశెట్టి సరిత శ్రీనివాస్, నాయకులు నెల్లి రమేష్, కేశవ్, దేవాలయ కమిటీ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం తగదు

### ప్రత్యేక అధికారి జీవరత్నం



**ఖానాపూర్ అక్టోబర్ 16 (జనంసాక్షి)** విధి నిర్వహణలో నిర్లక్ష్య ప్రవర్తన తగదు అని మండల ప్రత్యేక అధికారి జీవరత్నం అన్నారు. బుధవారం మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల తో నిర్వహించిన రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇంటి టాక్స్ వసూలు, ట్రేడ్ లైసెన్సుల విషయంలో నిక్కచ్చిగా మసులుకోవాలన్నారు. సకాలంలో ఇంటి టాక్స్ వసూలు చేయాలని ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరిగా వ్యాపారస్తులు పొందే విధంగా చూడాలని అన్నారు. అలాగే డ్రై డే, కంపోస్టు తయారీ, ప్రతి వారం క్లోరినేషన్, ప్రతిరోజు రోడ్లు శుభ్రపరచడం, నర్సరీలలో మట్టి సేకరణ, ఫాగింగ్ తదితర కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ ప్రత్యేక రివ్యూ సమావేశంలో ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాకర్ రావు, ఏపీవో తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్16,జనంసాక్షి,,** నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం అట్టహాసంగా నిర్వహించారు .కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ గా సోమా భూమా రెడ్డి, వైస్ చైర్మన్ గా ఈటెల శ్రీనివాస్, డైరెక్టర్ లతో వ్యవసాయశాఖ అధికారి ప్రమాణస్వీకారం చేయించారు. ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ హాజరయ్యారు.మున్సిపల్ చైర్మన్ నూతన మార్కెట్ చైర్మన్ తోపాటు పాలకవర్గసభ్యులను సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలోఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో రైతుల శ్రేయస్సు కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు లింగారెడ్డి,వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సొయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**నెరడిగొండఅక్టోబర్16(జనంసాక్షి):**రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించి అన్యాయం జరగకుండా సోయా కొనుగోలు పకడ్బందీగా అమలు చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలో సొయా కొనుగోలు కేంద్రాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు. ముందుగా రైతులను శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా దళారుల వద్ద అమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం మద్దతు ధర క్వింటాలుకు రూ.4892 ప్రకటించిందని అన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతుల కొరకు అధికారులు నీళ్ల భోజనం అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సాబ్లే కిషోర్ మార్కుఫెడ్ ఆఫీసర్లతో పాటు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



